పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 04, 201

## స్పందన కార్యక్రమానికి పోటెత్తిన అర్జీదారులు
## ఫిర్యాదులు, వినతులు స్వీకరించిన - జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి.

- - -

స్పందన ప్రజాఫిర్యాధుల పరిష్కార వేదికకు అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరై జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ, జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబుకు వారి సమస్యలపై తమ అర్జీలను అందజేసారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద హాలు లో స్పందన ప్రజాఫిర్యాధుల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు హాజరు కావడంతో వివేకానందహాలు కిటికిటలాండింది. ఈ స్పందన కార్యక్రమానికి 1028మంది అర్జీదారులు హాజరై జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్, జాయింట్ కలక్టర్-2, డిఆర్ఓ, బిసి వెల్ఫేర్ ఇడిలు వినతులు స్వీకరించి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసారు. ఇళ్లస్థలాలు, గృహాలు కావాలని, ఉద్యోగాలు, ఉపాధికల్పించాలని పింఛన్లు, రేషన్ కార్డులు అందజేయాలని అర్జీలను అందజేసారు. ఈ అర్జీల్లో రెవెన్యూ 652, డిఆర్ డిఏ పింఛన్లు 25, గృహ నిర్మాణశాఖ 5, వికలాంగల శాఖ 10, అర్బన్ హౌసింగ్ 140, పెన్షన్లు 25, వైఎస్ఆర్ బీమామా 11, రూరల్ హౌసింగ్ 160 రాగా సంబంధిత శాఖల అధికారులకు అందజేసారు.

ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కాకినాడ మున్సిపల్ పాఠశాల శ్రీనగర్ నందు అడ్వాన్స్ పౌండేషన్ కోర్సు (ఎ.ఎఫ్.సి) చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ కోర్సును ఎఎఫ్సి స్కూలు నందు సమర్ధవంతంగా కొనసాగించాలని, 2016 డిశంబరు నెలలో మున్సిపల్ స్కూలు లో చదివే ప్రతిభావంతులైన పేద పిల్లలకు వారిలో గల ప్రతిభ ఆధారంగా జాతీయ పోటీ పరీక్షలకు తగు శిక్షణ ఇచ్చుటకు ఏర్పాట్లు చేసారని మున్సిపల్ ఎ.ఎఫ్.సి స్కూలును కొనసాగించాలని కోరుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలక్టర్‌కి అర్జీ సమర్పించగా సమస్యను పరిశీలించి పరిష్కారించవలసిందిగా మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

తూర్పుగోదావరి జిల్లా ఫెసిలిటేటర్లు సంఘం ప్రెసిడెంట్ దుర్గప్రసాద్ ఎస్.సి కార్పోరేషన్ ఫెసిలిటేటర్స్‌గా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రతతో పాటు తమకు న్యాయంగా రావలసిన గౌరవ వేతన బకాయిలు, యూత్ వే పోర్టల్ రిజిస్ట్రేషన్ రుసుము జారీ చేయాలని కోరుతూ కలక్టరుకు అర్జీని అందించగా ఎస్.సి కార్పోరేషన్ ఇడిని విచారణ జరిపి పరిష్కారించవలసిందిగా ఆదేశించారు.

కాకినాడ సాంబమూర్తి నగర్ చెందిన సైయద్ మీర్ అబ్బాస్ దివ్యాంగుడనని తనకు ఎటువంటి పింఛను మంజూరు చేయలేదని సదరన్ సర్టిఫికెట్ ఉందని పెన్షన్ మంజూరు చేయమని కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా డిఆర్‌డిఎ పిడిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆత్రేయపురం మండలం లంకల పాలెంకు చెందిన వి.సత్యనారాయణ సర్వే నెం.235, రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో సర్వేనెం 96 లో 25 సెంట్లు చొప్పున 82మందికి పట్టాలు ఇచ్చారని సదరు పట్టాలు రెన్యూవల్ చేసి ఇవ్వసింనదిగా కలక్టర్ కోరుతూ అర్జీని అందజేయగా ఆత్రేయపురం తాహసిల్దారును విచారణ జరిపి తగు చర్యలు చేపట్టవలసినదిగా కలక్టరు ఆదేశించారు. జగ్గంపేట మండలం జె.కొత్తూరుకు చెందిన పెదపాటి దొరబాబు సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో 2010 సం. నుండి ప్లంబరు, ఎలక్ట్రీషన్ గా పని చేస్తున్నానని అప్పటి నుండి 2వేలు రూ.లు వేతనం చెల్లుస్తున్నారని జీతం పెంచవలసినదిగా కోరుతూ కలక్టర్ కు అర్జీని అందజేయగా గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్ ను పరిశీలించి పరిష్కరించాలని కలక్టర్ ఆదేశించారు.

ఐ.పోలవరం మండలం కొమరగిరి పంచాయితీకి చెందిన మాగాపు సత్తికొండలు, రేవు ఈశ్వరుడు, పోతుల కోటయ్యా తదితరులు 216 జాతీయ రహదారిని ఆనుకుని 5ఇటుకబట్టీలు అనధికారికముగా ఏర్పాటు చేసారని దీనికి పంచాయితీ, రెవెన్యూ శాఖల అనుమతి లేదని బట్టీల నుండి వచ్చే బూడిద, పోగ, వ్యర్థాలతో పంటపోలాలకు ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందని వాటిని తొలిగించాలని కోరుతూ జెసికి అర్జీని సమర్పించగా డిపిఒను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.గొల్లప్రోలు మండలం చెబ్రోలుకు చెందిన బిసి ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు బిసి సంక్షేమ హస్టల్ కి వెళ్లె దారికి ఇరువైపుల తుప్పలు, డొంక్కలు ఉన్నాయని ఆరు దాటితే వార్డెన్ హాస్టల్ లో ఉండరని జెసికి ఫిర్యాదు చేయగా బిసి సంక్షేమ శాఖ అధికారిని పరిశీంచాలని జెసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)